ఉత్తమ సేవలకు ప్రశంసలు


4


2

వీధి కుక్కల స్వైర విహారం

AKSHARA TODAY
అక్షర టుడే
TOWARDS... TRUTH. TRUST. TREND
www.aksharatoday.in




గాంధారి మండల కేంద్రంలోని కృష్ణ మందిరంలో శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. – అక్షరటుడే, గాంధారి


15-8-2025 NIZAMABAD / KAMAREDDY PAGES - 4









# మువ్వన్నెల రెపరెపలు

- నిజామాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ స్వాతంత్ర్య వేడుకలు
- ప్రసంగించిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

**అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. – అక్షరటుడే, ఇందూరు**




నిజామాబాద్ జిల్లాలో సంక్షేమ పథకాలను సజావుగా అమలు చేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. జిల్లాలో వానాకాలం సీజన్‌లో 4.19 లక్షల ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. అవసరమైన ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. జిల్లాలో 97,696 మంది రైతులకు రూ.755.29 కోట్ల రుణమాఫీ చేసినట్లు వివరించారు. రైతు భరోసా కింద 2,72,589 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.316 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు.

### భూ భారతికి 40,462 దరఖాస్తులు

జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ భారతి సదస్సులు ఏర్పాటు చేశారని చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం 40,462 దరఖాస్తులు వచ్చాయన్నారు. పేదల సొంతింటి కల నెరవేర్చడానికి జిల్లాలో 17,301 మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్నారు. ఇందులో 9,486 ఇళ్లకు మార్కింగ్ పూర్తికాగా.. 4,820 ఇల్లు బేస్ మెంట్ వరకు పనులు అయ్యాయని వివరించారు. 742 ఇళ్లు రూఫ్ లెవెల్, 237 స్లాబ్ లెవెల్ పూర్తి కాగా.. ఇప్పటి వరకు లబ్ధిదారుల ఖాతాల్లో రూ.60.36 కోట్లు జమ చేసినట్లు తెలిపారు.


– మిగతా 2వ పేజీలో..


- కామారెడ్డిలోని ఇందిరా గాంధీ స్టేడియంలో ఉత్సవాలు
- పాల్గొన్న వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**రాష్ట్రాన్ని గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా.. పథకాల అమలులో ఎక్కడా రాజీ పడటం లేదని రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. – అక్షరటుడే, కామారెడ్డి**



రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని కోదండ రెడ్డి అన్నారు. పేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో రేషన్ కార్డులను పంపిణీ చేశామన్నారు. జిల్లాలో కొత్తగా 15,302 రేషన్ కార్డులను మంజూరు చేశామన్నారు. అలాగే 48,971 మంది కుటుంబ సభ్యులను కార్డులో యాడ్ చేసినట్లు వివరించారు.

### రుణమాఫీతో కొత్త చరిత్ర

ఏకకాలంలో రూ.రెండు లక్షల రుణమాఫీతో కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని రైతు కమిషన్ చైర్మన్ అన్నారు. రాష్ట్రంలో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణమాఫీ చేశామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకున్నా.. రుణమాఫీ, రైతు భరోసా అందించామన్నారు. జిల్లాలోని రైతుల ఖాతాల్లో రూ.305.98 కోట్లు రైతు భరోసా కింద జమ చేశామన్నారు. యాసంగి సీజన్ లో 446 కొనుగోలు కేంద్రాల ద్వారా 73,640 మంది రైతుల నుంచి 3.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని వెల్లడించారు.

### మహిళలకు ఉపాధి

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని కోదండరెడ్డి పేర్కొన్నారు.


– మిగతా 2వ పేజీలో..












నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

## నిజాంసాగర్‌లోకి పెరిగిన ఇన్‌ఫ్లో

**అక్షరటుడే, నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ భాగం నుంచి భారీగా ఇన్‌ఫ్లో వస్తుండడంతో క్రమంగా నీటిమట్టం పెరుగుతూ వస్తోంది. శుక్రవారం సాయంత్రానికి ప్రాజెక్టులో 1405.00 అడుగులకు (17.80 టీఎంసీలు) గాను 1394.23 అడుగుల (6.23 టీఎంసీలు) నీరు నిలువ ఉంది. ఎగువ భాగం నుంచి నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 9,400 క్యూసెక్కుల వరద వస్తోంది.నిజాంసాగర్ ఎగువ భాగంలో నిర్మించిన సింగూరు ప్రాజెక్టులో శుక్రవారం సాయంత్రానికి 523.600 మీటర్లకు (29.917 టీఎంసీలు) గాను గాను 522.085 మీటర్ల (22.022 టీఎంసీలు) మేర నీరు నిల్వ ఉంది. సింగూరు ప్రాజెక్టులోకి ఎగువ భాగం నుంచి 7,694 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. సింగూరు ప్రాజెక్టు ఒక వరద గేటు ద్వారా 25,500 క్యూసెక్కుల నీటిని నిజాంసాగర్‌లోకి విడుదల చేస్తున్నారు. సింగూరు ప్రాజెక్టు ఇన్‌ఫ్లోకు అనుగుణంగా నీటి విడుదలను కొనసాగిస్తుండగా నిజాంసాగర్ ప్రాజెక్టులో రోజురోజుకు నీటి నిల్వ పెరుగుతుండడంతో ఆయకట్టు రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### సింగితం గేట్లు ఎత్తివేత



నిజాంసాగర్ ప్రాజెక్టు ఆయకట్టుకు అనుసంధానంగా నిర్మించిన సింగితం ప్రాజెక్టులోకి ఎగువ భాగం భారీగా వరద వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులోకి 300 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుండడంతో మూడుగేట్లను ఎత్తి నిజాంసాగర్ ప్రధాన కాలువకు నీటిని విడుదల చేశారు. ఏఈలు శివకుమార్ సాకేత్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నీటిని కాలువకు విడుదల చేశారు. సింగితం రిజర్వాయర్ నీటి సామర్థ్యం 416.550 మీటర్లు కాగా.. ప్రస్తుతం 415.900 మీటర్ల ఎత్తులో నీటినిల్వ ఉంది. అయితే సింగితం రిజర్వాయర్ పరిధిలోని నర్వ శివారులో ఆర్నెళ్ల క్రితం తూము వద్ద బుంగ పడడంతో ఇసుక బస్తాలను వేసి నీటి వృథాను అరికట్టారు. అయితే సింగితం రిజర్వాయర్‌లోకి ఎగువ భాగం నుంచి వస్తున్న ఇన్‌ఫ్లో కారణంగా బుంగ మరింత పెద్దగా అయ్యే ప్రమాదం ఉండడంతో ముందు జాగ్రత్త చర్యగా గేట్ల ద్వారా నీటిని నిజాంసాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు.

## పోచారం ప్రాజెక్టులోకి పెరుగుతున్న ఇన్‌ఫ్లో

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలాల వరప్రదాయిని పోచారం ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతోంది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గాంధారి పెద్దవాగు, తాడ్వాయి భీమేశ్వరం వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద వస్తోంది. 120 క్యూసెక్కుల నీటిని ప్రధాన కాలువలోకి విడుదల చేస్తున్నారు. రెండు మండలాల్లో వేసిన 12వేల ఎకరాల పంటలకు సంరక్షించేందుకు నీటిని విడుదల చేస్తున్నట్లు నీటి పారుదల శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం 20 అడుగులకు నీరు చేరుకుంది. కాగా.. ఇలాగే వర్షాలు కురిస్తే ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లు అవకాశాలు ఉన్నాయి. దీంతో రెండు మండలాల్లో పంటలకు నీరందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు వాగులు, ప్రాజెక్టుల వద్దకు ప్రజలెవరూ వెళ్లకూడదని నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సూచిస్తున్నారు.



## ముంపు గ్రామాలను సందర్శించిన అధికారులు

**అక్షరటుడే, బోధన్:** రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు మంజీర నది ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో నది పరీవాహక ప్రాంతాల్లోని ముంపు గ్రామాలను శుక్రవారం అధికారులు పర్యటించారు. బోధన్ మండలంలోని బిట్‌నెల్లి, కల్దుర్కి గ్రామాలను సందర్శించిన అధికారులు, శిథిలావస్థకు చేరిన ఇళ్లను పరిశీలించారు. వాటిలో ఉన్న కుటుంబాలను ఖాళీ చేయించి గ్రామ పంచాయతీ, స్త్రీ శక్తి భవనాలకు తరలించి పునరావాసం కల్పించారు. వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో బోధన్ తహసీల్దార్ విఠల్, ఎంపీడీవో మధుకర్, రూరల్ సీఐ విజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణకు మళ్లీ చీకటి రోజులు




**అక్షరటుడే, ఆర్మూర్ :** కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు మళ్లీ చీకటి రోజులు వచ్చాయని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే తలమానికంగా నిలిపి పదేళ్లలో కేసీఆర్ తెచ్చిన స్వర్ణయుగం.. కాంగ్రెస్ రాబంధుల పాలవుతుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ స్వరాష్ట్రంగా మారి బానిసత్వ శక్తుల కబంధ హస్తాల నుంచి బయటపడిన సంతోషం పదేళ్లలోనే మాయమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం పేరుతో బానిసత్వం, అణచివేత పాలన సాగిస్తోందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో మోసాలు కొనసాగిస్తూ ప్రజలను గోస పెడుతోందని జీవన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ అవినీతి, బీజేపీ దుర్నీతికి తెలంగాణ ప్రయోగశాలగా మారిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలకులు తెలంగాణను నిలువునా దోపిడీ చేస్తూ ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలకు కప్పం కడుతున్నారన్నారు. బీజేపీ తెలంగాణ పట్ల దుర్నీతి ప్రదర్శిస్తూ తెలంగాణపై పగ పెంచుకుని దగా చేస్తోందంటూ విమర్శలు చేశారు. తెలంగాణకు దక్కాల్సిన సెమీకండక్టర్ పరిశ్రమ ఏపీకి తరలించి తెలంగాణ నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన బీజేపీకి తెలంగాణలో ఉండే అర్హత లేదని మండిపడ్డారు. తెలంగాణపై మోదీ సర్కారు వివక్షపై నోరు విప్పని రాష్ట్ర బీజేపీ, కాంగ్రెస్ ఎంపీల వైఖరి సిగ్గుచేటని ఆయన విమర్శించారు. కాంగ్రెస్-బీజేపీ నిజస్వరూపాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలను తరిమికొట్టేందుకు ప్రజలంతా మరో సంగ్రామానికి సంసిద్ధులు కావాల్సిన సమయం ఆసన్నమైందని జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు.


నగరంలోని బీజేపీ కార్యాలయంలో జెండావిష్కరణ


బాల్కొండలో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో..


జుక్కల్‌లో ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు ఆధ్వర్యంలో..


కామారెడ్డి ఎమ్మెల్యే కేవీఆర్ క్యాంప్ ఆఫీస్‌లో..


ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో..


నగరంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

నిజామాబాద్ నగరంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన











# అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి

**మొదటిపేజీ తరువాయి:** తమ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని నిరంజన్ అన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 11,852 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500 కే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు చేయూత అందిస్తోందన్నారు. స్వయం సహాయక సంఘాల్లోని సభ్యులకు రుణాలు అందిస్తూ వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు.

### పాఠశాలల అభివృద్ధి

పాఠశాలల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు నిరంజన్ తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద బడుల్లో మరమ్మతులు చేపట్టామన్నారు. జిల్లాలలో 760 పాఠశాలల్లో పనులు మంజూరు కాగా.. 598 పాఠశాలల్లో పూర్తయ్యా యన్నారు. ఇందుకోసం రూ.22 కోట్లు విడుదల చేసినట్లు పేర్కొన్నారు.

### ఆర్వోబీల నిర్మాణానికి నిధులు

జిల్లాలోని మాధవ్ నగర్ ఆర్వోబీ పనులకు రూ.93 కోట్లు, అర్సపల్లి ఆర్వోబీకి రూ.137 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం లో భాగంగా 23 నూతనంగా ఏర్పడిన మత్స పారిశ్రామిక సహకార సంఘాలని ఎంపిక చేశామన్నారు. ఒక్కో సంఘానికి రూ.3 లక్షలు మూడు విడతలుగా ఇస్తామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. దివ్యాంగులైన స్నేహ సొసైటీ విద్యార్థుల నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పథకాల అమలులో రాజీపడటం లేదు

**మొదటిపేజీ తరువాయి:** ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో 12,905 యూనిట్లను 169.29 కోట్ల పెట్టుబడితో, పట్టణాల్లో154 యూనిట్లను 5.89 కోట్లతో ప్రారంభించామన్నారు. విద్యార్థుల యూనిఫామ్ కుట్టడం ద్వారా మహిళా సంఘాలకు రూ.1.16 కోట్ల ఆదాయం లభించిందన్నారు.

### సొంతింటి కల సాకారం

రాష్ట్రంలో ఇల్లు లేని పేదల సొంతింటి కల సాకారం చేయడానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్నారు. జిల్లాలో 11,818 ఇళ్లు మంజూరు కాగా 5,790 ఇళ్ల నిర్మాణం ప్రారంభించారన్నారు. 2,357 ఇళ్లు బేస్‌మెంట్ వరకు , 240 ఇళ్లు గోడల వరకు, 82 ఇళ్లు స్లాబ్ లెవల్ వరకు పూర్తయ్యాయని వెల్లడించారు. స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా వివిధ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. పలు పాఠశాలల విద్యార్థుల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం పలువురు ఉత్తమ అధికారులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్లు విక్టర్, చందర్ నాయక్, కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ చైతన్య రెడ్డి, జిల్లా అటవీశాఖ అధికారి నిఖిత తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థికి నగదు బహుమతి అందజేత

**అక్షరటుడే, ఆర్మూర్ :** నందిపేట్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు అర్సియా, అన్వల్, అతిక తెలుగు సబ్జెక్టులో ఉత్తమ మార్కులు సాధించారు. దీంతో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సదరు విద్యార్థులకు తెలుగు ఉపాధ్యాయురాలు బండారి శ్రీదేవి ఆధ్వర్యంలో రూ.7వేల నగదు బహుమతి అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మంజుల, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి చేరిక



**అక్షరటుడే, నిజాంసాగర్ :** మహమ్మద్ నగర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఇఫ్తాకర్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు సమక్షంలో పార్టీలో చేరగా, పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.

రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని పిలుపు ఇచ్చారు. కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకుడు మల్లయ్య గారి ఆకాష్, కాలిక్ పటేల్, గంగి రమేష్, కాశయ్య, కోరమండల్, సిద్దిరామి రెడ్డి, తోట రాజు, వెంకట్ రెడ్డి, గుడెపు భూమయ్య, వెంకట్రాములు, కాశి గొండ, ఇర్మల సంగయ్య, సంగమేశ్, బుచ్చిగొండ, మల్లు గొండ, సురేష్, కృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన శకటం


వ్యవసాయ శాఖ శకటం


జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ శకటం


పంచాయతీరాజ్ శాఖ శకటం


ఆర్టీసీ శకటం

# ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉమ్మడిజిల్లాలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నిజామాబాద్‌లోని పోలీస్‌పరేడ్ గ్రౌండ్‌లో, కామారెడ్డిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో కార్యక్రమాలు జరిగాయి. దీంట్లో భాగంగా ఆయా జిల్లాల్లో అమలవుతున్న పథకాలకు సంబంధించి శకటాల ప్రదర్శన ఆహుతులను ఆకట్టుకుంది. రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకాలకు సంబంధించిన శకటాలను ప్రదర్శనలో ఉంచారు. – అక్షరటుడే, నెట్‌వర్క్


కామారెడ్డిలో జిల్లా వైద్యారోగ్య శాఖ శకటం


గ్రామీణాభివృద్ధి శాఖ శకటం


ఆర్టీసీ శకటం


ఫైర్‌స్టేషన్ శకటం

# గంజాయి తరలిస్తున్న యువకుల అరెస్టు

**అక్షరటుడే, భీమ్‌గల్ :** పట్టణంలో గంజాయిని తరలిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. సీఐ సత్యనారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని కేసీఆర్ కాలనీలో నివాసముంటున్న అడికే వినీత్, రాయ్ సాగర్ అనే ఇద్దరు యువకులు నిర్మల్ జిల్లా భైంసా కుంట ఏరియాలో నివాసముంటున్న షేక్ మెహరాజ్ నుంచి గంజాయి కొనుగోలు చేసి విక్రయిస్తున్నారని తెలిసింది. కాగా భీమ్‌గల్ లోని కేసీఆర్ కాలనీ వద్ద రెక్కి నిర్వహించగా బొలెరో వాహనం లో అనుమానాస్పదంగా కనిపించిన వినీత్, రాయ్ సాగర్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. కాగా.. నిందితులిద్దరూ తమ వద్ద ఉన్న ప్యాకెట్లు పడేసి పారిపోవడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని పట్టుకున్నారు. వారి వద్ద నుంచి ఏడు ప్యాకెట్ల రూపంలో ఉన్న 30 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసునమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న గంజాయి ప్యాకెట్లు, మొబైల్ ఫోన్లను జప్తు చేశారు. కేసులో నిందితులను పట్టుకోవడానికి కృషి చేసిన భీమ్‌గల్ ఎస్సై సందీప్, మోర్తాడ్ ఎస్సై రాములును, సిబ్బందిని సీఐ అభినందించారు.

# వీధి కుక్కల స్వైర విహారం: ఇరవై మందికి గాయాలు..

**అక్షరటుడే, కామారెడ్డి:** రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాలలో చదువుతున్న నాలుగేళ్ల విద్యార్థిపై కుక్కలు దాడి చేశాయి. ఈ ఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి ధనుంజయ్ (4) మూత్ర విసర్జనకు బయటకు వెళ్లాడు. ఈ క్రమంలో అటుగా వచ్చినటువంటి వీధి కుక్కలు ఒకసారిగా బాలుడిపై దాడి చేయడంతో తీవ్రంగా గాయాలపాలయ్యాడు. విషయం తెలుసుకున్న పాఠశాల సిబ్బంది కుక్కలను తరిమే ప్రయత్నం చేయగా ఉపాధ్యాయురాలిపై సైతం దాడి చేసినట్లు సమాచారం. తీవ్ర గాయాలైన విద్యార్థిని స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించడంతో కామారెడ్డి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలో విద్యార్థికి చికిత్స కొనసాగుతోంది. కామారెడ్డి పట్టణంలో వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తున్నాయి. చిన్నారులు, పెద్దలు అనే తేడా లేకుండా దాడులకు పాల్పడుతున్నాయి. శుక్రవారం కామారెడ్డి పట్టణంలోని పలు కాలనీలలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. పలు కాలనీల్లో పలువురిపై దాడికి పాల్పడింది. పిచ్చికుక్క దాడిలో దాదాపు 20 మందికి గాయలైనట్టుగా తెలుస్తోంది. గాయపడిన వారు జిల్లా ఆస్పత్రికి చికిత్స కోసం పరుగులు తీశారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసలు

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. నిజామాబాద్‌లో బీసీ వెల్ఫేర్ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, కామారెడ్డిలో వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ కోదండి రెడ్డిలు సిబ్బందికి ప్రదానం చేశారు. కార్యక్రమాల్లో రెండు జిల్లాల కలెక్టర్లు వినయ్‌కృష్ణారెడ్డి, ఆశిష్ సంగ్వాన్, నిజామాబాద్ సీపీ సాయి చైతన్య, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

–అక్షరటుడే, నెట్‌వర్క్



బోధన్ సబ్‌కలెక్టర్ వికాస్ మహతోకు ప్రశంసాపత్రం అందజేస్తున్న నిరంజన్ | రాజేంద్రకుమార్, ఆర్డీవో | సురేశ్, పరిశ్రమల శాఖ జీఎం | నాగోరావు, గిరిజన సంక్షేమాధికారి | దశరథ్, ట్రెజరరీ డీడీ | రాజశ్రీ, డీఎంహెచ్‌వో | శ్రీకాంత్‌రెడ్డి, సివిల్ సప్లయ్స్ డీఎం



రాజు, ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ | శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ కో–ఆపరేటివ్ ఆఫీసర్ | అహ్మద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ | సంధ్య, కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్ | శిరీష, కలెక్టరేట్ జూనియర్‌అసిస్టెంట్ | శ్రావ్య, కలెక్టరేట్ జూనియర్‌అసిస్టెంట్ | నజీరుద్దీన్, ఐడీవోసీ ఎస్సై | శివప్రసాద్, అడిషనల్ కలెక్టరేట్ సబార్డినేట్



వెంకట్రావు, తహశీల్దార్, ఇందల్వాయి | గంగాధర్, తహశీల్దార్ | సాయిలు, నాయబ్ తహశీల్దార్ | స్రవంతి, సీనియర్ అసిస్టెంట్ | సంతోష్ రెడ్డి, తహశీల్దార్ | వసంత్ రావు, నాయబ్ తహశీల్దార్ | విజయ్ శేఖర్, వ్యవసాయశాఖ ఏవో | సుభాష్య, ఏఈవో



దైవగ్లోరీ, డిప్యూటీ పీడీ, ఆత్మ | వందన, డీపీఎం, ఆయూష్ | వెంకన్న, డైరెక్టర్, బీసీ వెల్ఫేర్ | అశోక్‌కుమార్, అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ | మధుసూదన్, అడిషనల్ డీఆర్‌డీవో | రమేశ్, అసిస్టెంట్ మేనేజర్, డీఆర్‌డీఏ | శ్రీలత, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ | రాములు, ఈవో, దేవాదాయ శాఖ



అశ్రఫ్ అలీ, ఏపీవో విద్యాశాఖ | ఓంకార్, కంప్యూటర్ ఆపరేటర్, విద్యాశాఖ | రవి, డీఈఈ, టీజీఈడబ్ల్యూఐడీసీ | నవాజ్ ఖాన్, సూపరింటెండెంట్, అగ్నిమాపక | నర్సింగ్‌రావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ | డాక్టర్ రవికిరణ్, ప్రొఫెసర్, మెడికల్ కాలేజ్ | మస్తాన్ అలీ, ట్రాఫిక్ ఏసీపీ | వెంకట్ నారాయణ, సీఐ, బోధన్‌టౌన్



సురేష్, ఇన్‌స్పెక్టర్, సీసీఎస్ | రజనీకాంత్, ఎస్సై | చందర్ రాథోడ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ | ప్రవళిక, ఎస్సై | శ్రీనివాస్ రాజ్, సీఐ | రాజశేఖర్, మాక్లూర్ ఎస్సై | హరిబాబు, ఎస్సై, త్రిటౌన్ | నర్సింలు, ఎస్సై, సీసీఆర్‌బీ



మాజిద్, సీనియర్‌అసిస్టెంట్, ఐఅండ్‌పీఆర్ | శ్రీనివాస్, ఏఎంవీఐ | ప్రసాద్, హోంగార్డ్, రవాణాశాఖ | నాగ్య, ఎస్టీవో | శేఖర్, గ్రౌండ్‌మెన్, రాజారాం స్టేడియం | నవాజ్, ఆర్ఐ | అజయ్‌సింగ్, కలెక్టర్ డ్రైవర్ | శిల్ప, సీఆర్పీ, మెప్మా



పద్మజ, మైనార్టీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ | ప్రశంసాపత్రాలు అందుకుంటున్న ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు | అబ్దుల్ రజాక్, జూనియర్ అసిస్టెంట్ | ప్రశంసా ప్రతాలతో గ్రామ కార్యదర్శులు | ఎల్లారెడ్డి మున్సిపల్ సిబ్బంది




కామారెడ్డి అదనపు కలెక్టర్ విక్టర్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న కోదండ రెడ్డి | నిఖిత, డీఎఫ్‌వో | డీఆర్‌డీవో సురేందర్ | ఉదయ్ శేఖర్, కలెక్టరేట్ ఎస్సై | వీణ, ఆర్డీవో | విజయలక్ష్మి, సూపరింటెండెంట్, బాన్సువాడ | నర్సింగ్ ఆఫీసర్, దేవునిపల్లి | కరుణశ్రీ, ఆర్టీసీ డిపో మేనేజర్